بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1

సంచిక 4

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadarqadian.in

31 మార్చి 2016, 21 జమాదివు స్సాని1437 హి.ఖ, 31 అమాన్ 2016 హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్‌ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు ఉండునది. నేను వెళ్ళే వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు అల్లాహ్ పంపిస్తాడు. అది ఎల్లప్పడు మీతో ఉండును.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపిరి:

"ఖలీఫా" ఉత్తరాధికారిని అందురు. సరైన అర్ధం దృష్ట్య సందేశహరుల ప్రావీణ్యతలను ఎవరైతే తనలో ఛాయగా చిత్రీకరించుకొందురో వారే సందేశహరుల ఉత్తరాధికారులు. అందు వల్లనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం క్రూర చక్రవర్తులకు "ఖలీఫా" బిరుదును వర్తింపజేయుటకు సుముఖత చూపకుండిరి. ఎందుకనగా ఖలీఫా సందేశహరుల ప్రతి రూపము. అంతేగాక ఏ మానవునికి ఈ భూమండలంపై శాశ్విత జీవనం లేనందున అల్లాహ్ తాలా భూమండలంపై గల ప్రాణులన్నింటిలో శ్రేష్ఠులు, సర్వోన్నతులైన సందేశహరులకు ప్రళయ కాలం వరకు ప్రతి రూపాల ద్వారా శాశ్వితంగా జీవింపజేయదలిచెను. తద్వారా ప్రపంచీకులు ఏనాడు, ఏ కాలంలో కూడ ప్రవక్తుత్వపు శుభముల నుండి దూరముండ కూడదు. అనే ఈ కారణం వలనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ పరంపరను ఎంచుకొనెను.

*(షహాదతుల్ ఖుర్‌ఆన్, రుహాని ఖజయిన్ సంపుటి 6, పుట 353)*

అల్లాహ్ తాలా సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహారులకు, ప్రవక్తలకు సహాయమును అందించుచు, వారికి విజయాన్ని చేకూర్చుతాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరము కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశించుచున్నాడు. "*కతబల్లాహొ ల అఘులి బన్న అన వరుసులీ*" (అల్ ముజాదిలా:22) ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కోకూడదనే ప్రవక్తల, సందేశహరుల అభిప్రాయమును, అదే విధముగా గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని అలాహ్ తాలా బహరతపర్చును. ఏ యదారముునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయదలిచారో దాని బీజము వారి హస్తములతోనే విత్తింపజేయును, కాని వారి హస్తములతో దానిని సంపూర్ణము చేయదు, అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి, విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశము కల్పించును. వారు పరిహసించిన తరువాత తన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు.

అనగా రెండు రకాల శక్తిని ప్రదర్శిస్తాడు. (1) మొదటిది:- స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది:- ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తు ఇక వీరి పని చెదిరిపోయినదని అలోచింతురు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును, కొందరు దురదృష్టవంతులు మత భ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు, కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు గారి సమయంలో ఈ విధముగానే జరిగినది. హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మత భ్రష్టులైరి. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిలా ప్రవర్తించసాగిరి. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజయల్లాహు అనుహుని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనమును చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును పూర్తి చేసెను. "*వల యుమక్కినన్న లహుం దీనహుముల్లజి ర్తజా లహుం వల యుబద్దిలన్నహుం మిన్ బఅది ఖౌఫిహిం అమ్‌నా*" (అన్నూర్:58) అనగా భయస్థితి తరువాత మళ్ళి వారి పాదములను మేము స్థిరపరుచుదుము. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో కూడ ఈ విధముగానే జరిగినది. హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ వాగ్దానము ప్రకారము ఇస్రాయిల్ సంతతిని గమ్యస్థానం చేర్చక ముందే ఈజిప్ట్ మరియు పాలస్తీన మార్గమధ్యలో మరణించిరి. వీరి మరణంతో ఇస్రాయిల్ సంతతిలో దుఃఖ సముద్రాలు ప్రవహించెను. ఈ అకాల మరణ దుఃఖముతో, హజ్రత్ మూసా అలైహిస్సలాం అకస్మిక ఎడబాటుతో ఇస్రాయిల్ సంతతివారు నలుబది దినముల వరకు రోధించుచుండిరని తౌరాత్‌లో ప్రస్తావించబడినది. ఇదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాంతో వ్యవహరించడము జరిగినది. వారిని సిలువ నెక్కించినపుడు వారి శిష్యులందరు చెల్లాచెదురయ్యారు. వారిలో ఒకడు మత భ్రష్టుడయ్యెను.

కావున ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్దతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచిపెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు దుఃఖించకుము. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీకొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు అల్లాహ్ పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఒక సంఘానికి ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీపై ఎడబాటు దినం తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్యవాగ్దానములు చేయువాడు, విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది. అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యేవరకు ఈ ప్రపంచము ఉండును. నేను అల్లాహ్ నుండి ఒకశక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్ధనలు చేయండి. ప్రతి దేశములోని పుణ్యపురుషులు ఏకమై రెండవ దైవ శక్తి ఆకాశము నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తి గలలవాడో మీకు చూపవవలెనని ప్రార్ధనలు చేయవలెను. మీరు మీ మరణం దగ్గరగా ఉన్నదని గ్రహించండి. ఏ సమయంలో ఆ గడియ వచ్చునో మీకు తెలియదు.

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-306)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్‌రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

## ఇస్లాం ప్రపంచ సంక్షోభము మరియు అహ్మదియ్య ఖిలాఫత్ అనుగ్రహములు

నా శీర్షిక ఏమనగా "ఇస్లాం ప్రపంచ సంక్షోభం మరియు అహ్మదియ్య ఖిలాఫత్ అనుగ్రహములు". మీరు విన్న ఖుర్ఆన్ మజీద్ ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని 104వ సూక్తిలో అల్లాహ్ తాలా విశ్వాసులనుద్దేశించి ఇట్లు సెలవిచ్చెను. "మీరందరూ అల్లాహ్ త్రాడును దృఢంగా పట్టుకొనుము. మీ మధ్య విబేధములు ఉండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకము చేసుకొనుము. మీరు పరస్పరం శత్రువులుగా ఉన్నప్పుడు అతడు మీ హృదయాలను ఏకం చేసెను. తద్వారా మీరు సహోదరులైనారు. అగ్ని గుండం అంచున నిలిచి ఉన్నప్పుడు అతడు మిమ్ములను రక్షించెను". అల్లాహ్ త్రాడు, ఉపకారమనగా ప్రవక్తృత్వము, ఖిలాఫత్ (ఉత్తరాధికారము) హృదయాలను ఏకం చేయు అల్లాహ్ త్రాడు, ఉపకారము ఇదే. వీటిని విశ్వసించు వారినే అగ్నిలో పడకుండా రక్షిస్తుంది.

అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ (అ.స)ను మసీహ్ మెహ్దీగా పంపెను. వీరు 1406 హిజ్రీ సం.లో జమాత్ అహ్మదియ్యను స్థాపించిరి. ఇప్పటి వరకు లక్షల మంది వీరి (అ), వీరి ఖలీఫాల హస్తంపై బైఅత్ చేసి అహ్మదియ్య జమాత్‌లో చేరిరి. వారందరూ అల్లాహ్ త్రాడును పట్టుకొనుట వల్ల అగ్ని నుండి రక్షింపబడ్డారు. కాని ముసల్మానులలో అధికులు నేటికి ఈ వరము నుండి దూరముగానే ఉన్నారు. హజ్రత్ ఇమామ్ మహ్దీ (అ.స), ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ (అ.య.త) బైఅత్ చేయకుండానే ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతామని వీరు భావిస్తున్నారు. ఇది వారి అపోహ. ఒక దప్పిగొన్న వాని దాహం తీర్చునది నీరు అని అల్లాహ్ తాలా తెలిపెను. ఎవరైనా నీరు త్రాగకుండానే తన దాహం తీరిపోతుందనుకుంటే అది వారి అజ్ఞానం అగును. ఇదే విధంగా అల్లాహ్ తాలా ముసల్మానులను ఈ ఆపదల, కష్టముల నుండి రక్షించుటకు ఖిలాఫత్‌ను స్థాపించెను. వారు ఈ వ్యవస్థతో ఏకం కానంత వరకు వారు ఆపదల నుండి బయట పడలేరు.

ముస్లిం దేశాలను ఒక్కసారి పరిశీలించినచో వారి దీనావస్థ కంట తడిపెట్టించును. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయాల నిలయమైన ఇరాక్ గత 22 సం.లుగా అంతర బాహ్య కుట్రలలో చిక్కుకొని లక్షల మంది ముస్లింలు మరణించి, అనేకమంది వికలాంగులైరి. అమెరికా సైన్యాలు వెళ్ళిపోయిన తరువాత షియా, సున్నీ వర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఇది ఎప్పుడు ఆగుతుందో కూడా తెలియని పరిస్థితి. ఇరాక్ ప్రక్కనే సీరియా దేశం కలదు. సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) ఈ దేశానికి వలస వెళ్లదలచిరి. ఈ దేశం కూడా గత 3-4 సం.ల నుండి అంతర్గత పోరులో చిక్కుకున్నది. ఒక వర్గం అధికారం చెలాయించాలని చూస్తే మరొకరు వారిని దించి స్వయంగా అధికారాన్ని వశపరచుకోవాలనుకుంటున్నారు. ఇరువైపుల జరుగుతున్న మారణ కాండలో లక్షల మంది ముసల్మానులు నలిగిపోతున్నారు. ఇరువర్గాల వాయుసేనలు తిరుగుబాటుదారులను మట్టిగొట్టే ముసుగులో అభం శుభం తెలియని పౌరులపై విషబాంబులను ప్రయోగిస్తున్నాయి. మరో వైపు కూడా ఇటువంటి ఆయుధాలనే వాడుట వల్ల అమాయక పిల్లల, వృద్ధుల, స్త్రీల మృతదేహాలతో వీధులు నిండిపోతున్నాయి. 30 లక్షల మంది స్వదేశం వదిలి పక్క దేశంలో ఆశ్రయం పొందుతున్నారు.

ఒక కుట్రలో భాగంగా "దౌలతె ఇస్లామియా ఇరాన్ వ షామ్" స్థాపించబడింది. వారు ఒక ఖలీఫాను కూడా ఎన్నుకున్నారు. ముస్లిముల మృతదేహాలపై ఈ ఖిలాఫత్ స్థాపించబడింది. అల్లాహ్ తాలా తన ఖిలాఫత్ చిహ్నం ఇదని తెల్పెను. *(వలయుబద్దిలన్నహుమ్ మిన్‌బఅది ఖౌఫిహిమ్ అమ్‌నా - నూర్ 56)"* అది వారి భయానక స్థితిని శాంతి స్థితిగా మార్చును. కాని ఈ ఉచిత ఖిలాఫత్ శాంతిని భయానక స్థితిగా మార్చింది. ఇదే దీని అసత్యానికి నిదర్శనము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ నస్రహుల్లాహు నస్రన్ అజీజ ఈ ఉచిత ఖిలాఫత్‌ను ప్రస్తావిస్తూ ఇట్లు తెలిపిరి - "ఖిలాఫత్ ఖిలాఫత్ అని నినదించు ఇటువంటి వారికి అల్లాహ్ తాలా ఖిలాఫత్ ఇచ్చి తన ప్రతినిధిగా ఎన్నుకొనునా ? దయామయుడైన అల్లాహ్ క్రూరులకు, హింసాత్ములకు సహాయం చేయునా ? ఎన్నటికి చేయడు. ముహమ్మద్ (స) భవిష్యవాణుల ప్రకారం ఖిలాఫత్ మసీహ్ మౌవూద్ ద్వారా అల్లాహ్ సహాయ సహకారాలతో కొనసాగవలసి ఉండెను. ఇది తప్ప ఖిలాఫత్ ప్రతి నినాదము ధర్మం పేరుతో ప్రాపంచిక లాభాన్ని పొంది అధికారాన్ని వశపరచుకొను కుట్రే అగును. ఇక్కడ గత జుమా ఒక టివి ఛానెల్‌కు ఇంటర్వ్యూలో ఏ ఖిలాఫత్ ప్రారంభమగునని మీరు భావిస్తున్నారో అది (నిజమైన) ఖిలాఫత్ కాదని నేను వారికి తెలిపినాను. ఖిలాఫత్ ప్రారంభమైనది. అది హింసతో కాక అల్లాహ్ సహాయంతో నడుచును. ముస్లిం జాతి దీనిని గ్రహించి వీరి మధ్య గల బేధాభిప్రాయాలను దూరము చేసుకున్నచో వారికే ఉత్తమము" *(ఖుత్‌బా జుమా 4 జూలై 2014).*

వీటి తర్వాత ఈజిప్టు ఇస్లాం విద్యకు పెట్టింది పేరు. ఇది కూడా గత కొన్ని సంవత్సరాలుగా అంతర్యుద్ధాలలో నలుగుతున్నది. అధికారంలో ఉన్న ఒక అధికారిని తొలగించుటకు అనేక మంది ప్రాణాలు వదిలినారు. మరొక అధ్యక్షున్ని ఎన్నుకుని వారు అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే గద్దె దించి జైలుకు పంపినారు. నేడు ఇక్కడ ఒక సైన్యాధిపది అధ్యక్షుడై అధికారంలో యున్నాడు. పూర్వ, ప్రస్తుత అధ్యక్షుల మద్ధతుదారుల మధ్య నిత్యం దాడులు జరుగుతున్నాయి. వేలమంది ముస్లింలు హత్యచేయబడుతున్నారు. ఈ రాక్షస చర్యలే యెమన్, బెహ్రాయిన్, ఆఫ్ఘానిస్తాన్, పాలస్తీనా, లెబనాన్‌లలోనూ కొనసాగుతున్నాయి.

శ్రోతలారా ! విచారమేమనగా - ముస్లిం దేశాలలో గొప్ప గొప్ప సంస్థలు య్యున్నవి. ఉదా : (ఒఐసి) ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌లో 6 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. అలాగే రాబ్తా ఆలమ్ ఇస్లామి, జామిఅతుల్ దౌలుల్ అరబియాలు కలవు. ముసల్మాన్ దేశాల సంస్థలన్ని ఇరాక్, షామ్, మిసర్, యెమన్, పాలస్తీనా, లిబియాలలో వారి రక్తం పారుటను చూస్తున్నాయి. వీరికి షామ్ వీధులలో, రోడ్లపై ముసల్మానుల శవాల గుట్టలు కనిపిస్తున్నాయి. వారి తలలను వేరు చేసి మంటలలో పడేసి శిరస్సులతో వివిధ ఆటలాడుతున్నారు. అన్ని చూస్తూ కూడా ఈ దేశాల నాయకులకు ఆందోళనకారుల్ని అదుపు చేసే శక్తి లేదు. ఈ చర్యని ఖండించడం లేదా విచారం వ్యక్తం చేయడం తప్ప ఇంకేమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. అంతర్గత ఈర్ష్య ద్వేషాలు శత్రుత్వము వారిని అంతర్జాతీయ రాజకీయాలలో విలువ లేకుండా చేశాయి. కాని యూరోపియన్ యూనియన్‌లో కేవలం 28 దేశాలే యున్నప్పటికీ అంతర్జాతీయ రాజకీయాలలో తమ ఇష్టాన్ని అమలుపర్చు సామర్థ్యాన్ని కలిగియున్నారు.

పంజాబ్ గ్రామాలలో ఒక కథ చెలామణిలో యున్నది. ఒక వృద్ధుడికి తొమ్మిది మంది కొడుకులు ఉండేవారు. ఆ వృద్ధుడు తన మరణం సమీపిస్తున్నదని గ్రహించి తొమ్మిది కర్రలను తెప్పించి వాటిని ఒక త్రాడుతో గట్టిగా కట్టి తన కొడుకులను ఒక్కొక్కరిని పిలిచి ఆ కట్టెల మోపును విరవమన్నాడు. ప్రతీ ఒక్కరూ విరుచుటకు ప్రయత్నించి విఫలమైరి. ఆ తర్వాత ఆ తండ్రి కట్లు విప్పి ఒక్కొక్కరికి ఒక్కొక్క కర్రను ఇచ్చి విరవమన్నాడు. వారందరూ ఒక్క క్షణములోనే విరిసిరి.

శ్రోతలారా ! ఈ కథలో ముసల్మానులకు ఓ గొప్ప పాఠము కలదు. వారు ఖిలాఫత్‌కు విధేయులుగా, ఖిలాఫత్ అనుగ్రహ తాడుతో తమను బంధించుకున్నంత వరకు ప్రపంచపు ఏ శక్తి వారికి నష్టం కలిగించ లేక పోయింది. కాని ఎప్పుడైతే ఖిలాఫత్ బంధము నుండి విముక్తులైనారో ప్రపంచ శక్తులు వారిని నాశనం చేశాయి. సయ్యద్‌నా ముహమ్మద్ (స.అ.స) దీనినే ఒక హదీసులో ఇట్లు తెలిపిరి. "

(8వ పేజీలో చూడుము)

# జుమా ప్రసంగము

ప్రపంచములోని అనేకులు అనేకమైన అనవసరపు విషయాలను గూర్చి మాట్లాడుచూ ఉంటారు. కొందరు సరదాగా ఇతరులను ఏమైనా అన్నచో వివాదములు తలెత్తును, సమస్యలు ఎదురగును. కొన్ని సార్లు సభలలో నిష్ప్రయోజన విషయాలు మాట్లాడుదురు. మరి కొందరు మాట వరసకు మాట్లాడుదురు. కొందరు ఇతరులకు బాధ కలిగించే విధముగా వక్రభాషలు మాట్లాడుదురు. లేదా ఎవరికి లాభము చేకూరని మాటలు మాట్లాడుదురు. కేవలం సమయం వృధా అగును.

అందుకే ఒక విశ్వాసి కూడ అల్లాహ్ తఆలా లక్షణములను అలవర్చుకొంటూ అల్లాహ్ తఆలా కూడ తనతో ఇలా వ్యవహరించవలెనని ఆశించినప్పుడు తన సోదరులు నిజమైన హృదయముతో తమ తప్పిదములను అంగీకరించుచు వచ్చినప్పుడు విస్మరించవలెను. వారి కొరకు దుఆ కూడ చేయవలెను. క్షమాపణ కోరకున్నను అల్లాహ్ తఆలా వారి తప్పిదములను క్షమించవలెనని, మమ్ములను క్షమించవలెనని దుఆ చేయవలెను. ఒక్కసారి ఒక విధముగా, మరోసారి మరో విధముగా కాకుండ మానవుని స్వభావం ఎల్లప్పుడు పటిష్టంగా ఉండవలెయును.

కావున నమాజుల హక్కులు చెల్లించని వారు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇస్తామను ప్రతిజ్ఞను పూర్తి చేయనివారు పరిశీలించుకోవలెను. అహ్మదియ్యత్ వలన ఇక్కడికి వచ్చినవారు, ఇక్కడికి వచ్చి పౌరసత్వము లభించిన తరువాత మరచిపోయినారు. ఇటువంటి వారు అధికాధికముగా జమాఅత్ సేవకు ముందుకు రావలెను. కాని కొన్ని సందర్భాలలో వారు అభ్యంతరాలు కూడ వ్యక్తం చేస్తారు. ఇలాంటివారు స్వచ్ఛమైన భక్తులు కారు, స్వచ్ఛమైన విశ్వాసులు కారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు కష్టాలలో కూడ, సుఖాలలో కూడ ఎల్లప్పుడు ఒకే విధముగా ఉండవలెను. మరియు ఉన్నత లక్షణాలను ప్రదర్శించవలెను. అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఎల్లప్పుడు అతని ఆస్థానంలోనే త్యాగాలు చేయుటకు సిద్దంగా ఉండవలెను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 ఫిబ్రవరి 2016 (26 తబ్లీఘ్ 1395 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

ప్రపంచములోని అనేకులు అనేకమైన అనవసరపు విషయాలను గూర్చి మాట్లాడుచూ ఉంటారు. కొందరు సరదాగా ఇతరులను ఏమైనా అన్నచో వివాదములు తలెత్తును, సమస్యలు ఎదురగును. కొన్ని సార్లు సభలలో నిష్ప్రయోజన విషయాలు మాట్లాడుదురు. మరికొందరు మాట వరసకు మాట్లాడుదురు. కొందరు ఇతరులకు బాధ కలిగించే విధముగా వక్రభాషలు మాట్లాడుదురు. లేదా ఎవరికి లాభము చేకూరని మాటలు మాట్లాడుదురు. కేవలం సమయం వృధా అగును.

'లఘ్వ్'నకు నిఘంటువులో అనవసర, నిష్ప్రయోజనము లేదా ఆలోచించ కుండా, వృధాగా, అవివేకుల వలె మాట్లాడం అనే అర్థములు గలవు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనవసర మాటల నుండి విశ్వాసులను నివారించినాడు.

అల్లాహ్ తఆలా యొక్క ఆ ఆదేశమును ఒక చోట వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక సంఘటను తెలుపుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపేవారు. **వయిజా మర్రూ బిల్లఘ్వి మర్రూ కిరామా** ( అల్ ఫుర్ఖాన్: 73) ఇందులో విశ్వాసుని లక్షణము చెప్పబడెను. పనికి మాలినవి తారస పడినప్పుడు అచటి నుండి గాంభీర్యముగా వెళ్ళిపోయెదరు. కాని విచారము! స్త్రీల ఉదాహరణ ఇవ్వబడినదని ఇప్పుడు కొందరంటారు. సదా స్త్రీల దృష్టి వృధా విషయముల వైపు యుండును. కానిప్పుడు పురుషుల పరిస్థితి కూడ ఇటులనే యున్నది. ఉదా॥ అకారణముగా ఇతరులతో ఇట్లడుగుదురు. ఈ వస్త్రము ఎంతకు తీసకున్నారు. ఈ నగలు ఎక్కడ చేయించినారు. ఇవి చిన్న చిన్న విషయములు. ఇవి కూడ పనికి మాలినవే. ఇవి కేవలం ప్రాపంచిక, నిరుపయోగమైన విషయములే. కొన్ని సార్లు ప్రక్కన కూర్చున్న స్త్రీలపై దుష్ప్రభావము పడును. ఆమె కథ మొత్తం తెలుసుకోనంత వరకు ఆడవారికి తృప్తి కలుగదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వినిపించేవారు. ఒక స్త్రీ ఉంగరము చేయించుకొనెను. కాని ఏ ఒక్కరు కూడ ఆ ఉంగరము గూర్చి తెలుసుకోలేదు. అది చాలా అందమైన బంగారు ఉంగురము. ఆమె తట్టుకోలేక ఇంటికి నిప్పు పెట్టెను. ఏమైనా మిగిలినదా అని ప్రజలు అడిగిరి. ఈ ఉంగురము తప్ప ఏమియును మిగలలేదు అని చెప్పను. ఒక స్త్రీ సోదరి! ఈ ఉంగరము ఎప్పుడు చేయించినావు, ఇది చాలా అందంగా యున్నదని అడిగెను. ఇదే విషయము నీవు నాతో ముందుగానే అడిగి యుంటే నా ఇల్లు ఎందుకు దహనమయ్యేది అని ఆమె వాపోయెను.. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఈ అలవాటు ప్రత్యేకంగా స్త్రీలలోనే కాదు పురుషులలో కూడ గలదు. కొన్ని సార్లు అనవసరపు ప్రశ్నోత్తరాల పరంపరను సాగించెదరు. అస్సలాము అలైకుమ్ తెలిపిన తరువాత ఎక్కడి నుండి వచ్చినారు? ఎక్కడికి వెళ్ళుచున్నారు ? ఆదాయమెంత ? ఇతరులకు ఈ విషయములలో పడవలసిన అవసరమేమున్నది ?. పశ్చిమ దేశములను ఉదహరించుచు వారిట్లనిరి. అనగా ఆంగ్లేయులలో ఇలా ఎప్పుడు జరగదు. నీ ఉద్యోగం ఎక్కడ ? నీ వేతనమెంత? అని ఒకరు మరొకరిని అడగరు. వారు గుచ్చి గుచ్చి ప్రశ్నించరు.

(సేకరణ: మహిళలకు ఉపన్యాసం, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 15, పుట 397)

ఇతరులకు నష్టం కలిగించేది మాత్రమే లఘ్వ్ కాదు. ప్రతి నిరుపయోగ విషయము లఘ్వ్ అనబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట దీనిని వివరించుచు ఇట్లనిరి. ఒక ప్రత్యేక ఆటంకము, నష్టము కలుగించని పని కూడ వృధాయే. *(ఇస్లాం తత్వజ్ఞానం, రుహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 349)* అనగా ఆటంకములు, నష్టములు కలుగజేయు విషయములన్ని వృధాయే అని అర్థం.

కావున విశ్వాసుని సంభాషణ ఎల్లప్పుడు ఉద్దేశముతో కూడిన, అన్ని రకాల వృధాలకు అతీతంగా యుండును. కాని మనము పరిశీలించినచో చాలా మంది అనవసరముగా మాట్లాడుచుందురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన కొన్ని గుణపాఠము గల సంఘటనలను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిరి. వాటినిప్పుడు ప్రవేశపెట్టెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కథాంశం ఇట్లు వినిపించేవారు. ఒక గ్రామీణ వ్యక్తి లాహోర్ వచ్చెను. మూటలు మోసేవాడు లేదా పారిశుద్ధ పని చేసేవాడు. పట్టణములో చాలా ఆందోళన వాతవరణంను అతడు చూసెను. పెద్ద అల్లరి జరుగుచున్నది. హిందువులు, ముస్లిములు, స్త్రీలు, పురుషులు అందరు ఏడ్చుచున్నారు. అతడు ఇందుకు గల కారణమును

అడిగెను. మహారాజా రంజీత్ సింగ్ చనిపోయినారని అతనికి చెప్పబడెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఆ రోజులలో సిక్కుల పరిపాలన నిందలకు గురి అవుచుండెను. ఆ కాలములో కొందరు రాజులు చాలా నిందకు గురైరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా నేను చాలా సార్లు విన్నాను. మహారాజా రంజీత్ సింగ్ హయాంలో చాలా వరకు శాంతి భద్రతలు ఉండేవి. అతడు చాలా వరకు దుష్టత్వములను దూరము చేసెను. సిక్కులు ముస్లిములపై చేసిన హింసల సంఘటనలు ఇతర కాలమునకు చెందినవి. ఆ రోజులలో కేంద్ర ప్రభుత్వము చిన్న చిన్న ముక్కలలో విడిపోయినది. దోపడీలు జరుగుచుండెను. ఇష్టారాజ్యము కొనసాగుచుండెను. శాంతి ఏర్పడాలని, ముస్లిములతో సత్ప్రవర్తన చూపవలెనని మహారాజా రంజీత్ సింగ్ సదా ప్రయత్నించేవారు. కొంత వరకు ఫలితము కూడ సాధించిరి. (వారి గురించి మరింత వివరించుచు) ముస్లిములు కూడ మంత్రులుగా యుండేవారని తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లంటున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తండ్రి మా తాత గారు వారి సైన్యాధిపతులలో యుండిరి. చాలా ముస్లిములు కూడ పెద్ద పెద్ద పదవులలో యుండిరి. వారి వలన దేశములో ఏర్పడిన శాంతిని, వారి కంటే ముందు కొనసాగిన అశాంతిని గుర్తు చేసుకొని వారి మరణము వలన అందరు శోకసంద్రములో ఏడ్చుచుండిరి. ఆ గ్రామీణ వ్యక్తి ఈ ఆందోళనకు కారణము అడగగానే మహారాజా రంజీత్ సింగ్ మృతిచెందినారని అతనికి చెప్పబడెను. అతడు చాలా ఆశ్చర్యముతో ఆ వ్యక్తి ముఖమును చూచి ఇట్లడిగెను. మీరింత ఆందోళన ఎందుకు చెందుచున్నారు. నా తండ్రి వంటి ప్రజలు చనిపోయినారు. మహారాజా రంజీత్ సింగ్ స్థాయి ఎంత ?. ఈ కథాంశం తెలిపి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారు. ఒక వ్యక్తి దృష్టిలో ఏ వస్తువునకు విలువ గలదో అదే అతని దృష్టిలో పెద్దదగును. ఆ వ్యక్తి తండ్రి అతనితో సత్ప్రవర్తనగా వ్యవహరించేవాడు, అందుకే అతనికి అతడు ప్రియుడై యుండెను. మహారాజా రంజీత్ సింగ్ సత్ప్రవర్తన లక్షలాది మందితో యున్నను అతడు లక్షలలో లేకుండెను, దేశ శాంతి చాలా పెద్ద విషయమని అర్థము చేసుకొనుటకు అతనికి దూరదృష్టి కూడ లేకుండెను. వ్యక్తిగత ప్రయోజనము ప్రజా ప్రయోజనం ముందు అర్థరహితం. అందుకే అసలు నేను గౌరవించవలసిన వ్యక్తి నా తండ్రి, అతడే చనిపోయిన తరువాత మహారాజా రంజీత్ సింగ్ చనిపోయినచో ఏమవుతుందని అతడు భావించెను.

*(సేకరణ: అల్ ఫజల్ తేది: 6 జూన్ 1952, సంపుటి 6/24, పుట5, సంచిక 135)*

కావున ప్రపంచములో తమ అవసర ప్రాముఖ్యతను బట్టి కొన్ని చిన్న వస్తువులు పెద్దవిగా, మరికొన్ని పెద్ద వస్తువులను చిన్నవిగా భావించి, విస్మరించును. బాలునికి అత్యంత విలువైన వజ్రము ఇచ్చినను దానిని ఎలా గౌరవించును.

అందుకే ఒక విశ్వాసి తన వ్యవహారములతో, తన నడవడితో ఇతరులకు ఉపయోగపడి, ఇతరులకు ఉపకారము చేసి తనకంటు ఒక ప్రత్యేకతను కల్పించుకొనుటకు ప్రయత్నించవలెను. ఒక నిర్దేశిత పరిధిలో గాక, అతడు ఉండే ప్రాంతములో, అతడు నివసించుచున్న సమాజంలో కూడ అతనికి ప్రాముఖ్యత చేకూరవలెను. ప్రతి వ్యక్తికి ఒక పరిధి యుండును. ఒక అహ్మదీయుని పరిచయము, సద్భావనగల పరిచయం కేవలం అతని వ్యక్తిత్వం వరకే పరిమితం గాకుండ, అతనికి మాత్రమే ప్రయోజనము కలిగించకుండా జమాఅత్ పేరు ప్రతిష్టలకు కూడ కారణమగును. ఈ విధముగా ప్రచార మార్గములు కూడ తెరుచుకొనును. అహ్మదియ్యాత్ గూర్చి ప్రపంచమునకు కూడ తెలియును. ప్రభావ వంతుడైన ఒక అహ్మది ఉన్నా కూడ ఇస్లాం యొక్క వాస్తవము, ప్రపంచ శాంతి భద్రతలకై నేటి కాలములో యదార్థమైన ఇస్లాం బోధనల ద్వారనే పరిపూర్ణమైన శాంతిని స్థాపించవచ్చుననే సత్యము ప్రపంచానికి తెలియును. ఈ సత్యం ప్రపంచీకులకు తెలియనప్పుడు, ప్రపంచీకులలో ఈ విజ్ఞత లేనప్పుడు మనలోని ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలో తెలియజేయుటకు కృషి చేయవలెను.

కొందరు నామమాత్రపు త్యాగములు చేసి, మేము చాలా చేసినామని భావించుకొందురు. లేదా కొందరు త్యాగములు చేయకుండానే త్యాగములు చేసినవారి వలె గొప్పలు చెప్పుకొందురు. లేదా ఇతరులకు ఉపకారము చేసినామని ఊహించుకొందురు. ఇటువంటి వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటన తెలిపేవారు. ఒకరు ఒక వ్యక్తికి విందు ఇచ్చెను. తన సామర్థ్యము ప్రకారము అతని అతిథ్యములో ఎలాంటి లోపము రాకుండా చూసుకొనెను. అతిథి వెళ్ళిపోవుచున్నప్పుడు అతనితో ఇట్లు క్షమాపణ కోరెను. నా భార్య అనారోగ్యముతో యుండెను. అని మరి కొన్ని ఆటంకములను తెలిపి, నేను అన్ని విధాలా సేవలందించ లేకపోయాను, కావున మన్నించి, క్షమించగలరని అడిగెను. ఇది విని అతిథి ఇట్లనెను. నీవు ఏ ఉద్దేశముతో అడుగుచున్నావో నాకు తెలుసు. (అనగా నేను నిన్ను ప్రశంసించాలని, నీ ఉపకారము అంగీకరించాలని ఇవి అతిథి ఆలోచనలు.) నీవు నాతో ఇలా ఆశించకుము. నీవే నా ఉపకారమును అంగీకరించవలెను. అందుకు అతిథ్యమిచ్చిన వ్యక్తి మీపై ఉపకారమును చేసినాననే ఉద్దేశము నాకు లేదు. వాస్తవానికి నేను అన్ని విధాలా మీ సేవ చేయలేక పోయినందుకు బాధపడుచున్నాను. మీ ఉపకారము నాపై యున్నచో చెప్పగలరు. అందుకు నేను కృతజ్ఞత తెలిపెదనని విన్నవించుకొనెను. సమాధానముగా ఆ అతిథి ఇట్లనెను. నీవు ఏమి చెప్పినా నీ అసలు ఉద్దేశము నాకు తెలుసు. (మనసులోని మాట తెలిసినట్లుగా మాట్లాడెను) గుర్తుంచుకొనుము. నీవు నాకు భోజనం మాత్రమే పెట్టినావు. (అంతకంటే ఎక్కువ ఉపకారము నీవు చేసినదేమిటి ?) నీపై నా ఉపకారము చాలా గలదు. నీవు కాస్త నీ గదిని చూడుము. (నీవు నన్ను కూర్చోబెట్టిన డ్రాయింగ్ రూమ్‌లో వేలాది రూ॥ల వస్తువులున్నవి.) నా కొరకు ఆహారము తీసుకొని రావడానికి నీవు లోపలికి వెళ్ళినప్పుడు నేను తలచినచో దీపం వెలిగించి మొత్తం దహనం చేసేవాడిని. నీవే చెప్పుము ఒక్క పైసా వస్తువు కూడ యుండునా?. కాని నేను అలా చేయలేదు. నీపై గల నా ఈ ఉపకారము తక్కువా? ఇది విని ఆ గృహస్తుడు అవును మీరు నాకు చాలా ఉపకారము చేసినారు. మీరు నా గృహమును దహనం చేయనందుకు నేను మీకు కృతజ్ఞత తెలుపుచున్నాను అని తెలిపెను. ఉపకారి ఉపకారమును గుర్తించి కృతజ్ఞతలు తెలిపే బదులు నేనే ఉపకారము చేయుచున్నానని భావించు వ్యక్తి కూడ యున్నాడు. *(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 13, పుట 592)* వాస్తవానికి ఒక విశ్వాసి యదార్థ రీతిలో ఉపకారము చేయువారి పట్ల కృతజ్ఞత భావము కలిగియుండవలెను. ఈ వ్యక్తి వలె కృతఘ్నులుగా యుండకూడదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించే ఒక ఉదాహరణ ద్వారా ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మురబ్బీలకు ఉపదేశము చేసిరి. హజ్రత్ గారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ప్రస్తావించేవారు. ఒక రాజు ఒక మత గురువుకి అభిమానుడయ్యెను. తన గురువును దర్శించమని తన మంత్రితో కూడ అనేవారు. మంత్రికి ఈ గురువు పరిస్థితి తెలుసియున్నందున దాటవేసేవాడు. తుదకు ఒక రోజు రాజు ఆ గురువు వద్దకు వెళ్ళినప్పుడు తన మంత్రిని కూడ వెంట తీసుకెళ్లెను. రాజును సంబోధించుచు ఆ గురువు ఇట్లనెను. ఓ మహారాజా! ధార్మిక సేవ ఎంతో గొప్పది. చాలా మంచిది. సికందర్ రాజు ఇస్లాం ధర్మమునకు సేవ చేసెను. అందుకే అతను నేటికి గుర్తించబడుచున్నాడు. *(గతంలో ఏదో ఒక విషయములో ఈ కథను ఇంతకు ముందు కూడ ప్రస్తావించినాను.)* ఇది విని మంత్రి ఇట్లనెను. ఓ మహారాజా! గురువు గారికి ధర్మముతో పాటు చరిత్రలో కూడ నైపుణ్యం గలదు. సికందర్ ఇస్లాం కంటే ముందే జరిగిపోయెను. అతని గురించి గురువుగారు ఇలా మాట్లాడుచున్నారు. అనగా గరువు గారు దైవ మిత్రులు మాత్రమే కాదు. గొప్ప చరిత్ర కారులు కూడ. వీరు క్రొత్త చరిత్ర సృష్టించినారు. ఫలితముగా గురువు గారితో రాజుకు అసహ్యము ఏర్పడెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథ వినిపించి విజ్ఞాన కార్యక్రమాలు కూడ అత్యవసరమని తెలిపేవారు. మానవునికి ఇది తెలియనంత వరకు ఇతరుల దృష్టిలో హీనమగును. అందుకే సమావేశ గౌరవములను తప్పక పాటించవలెను. ఉదా॥ ఒక సలహా సమావేశము జరుగుచుండగా ఒక గొప్ప విద్యావంతుడు వచ్చి అందరి ముందు పరుండినచో అతని విద్యను ఎవరు గౌరవించరు. అతని పట్ల ప్రజలలో దుష్ప్రభావము పడును. ఒక ముబల్లిఘ్, మురబ్బి ఏదేని సమావేశములో పాల్గొనదల్చినచో ఆ సమావేశము ఎటువంటిదో తప్పక తెలుసుకొనవలెయును. అంతేగాక సత్కార్యుల సమావేశములో పాల్గొనుటకు అవసరమైన జియాగ్రాఫి, చరిత్ర, గణితము, వైద్యము, సంభాషణ నియమములు మొదలగు వాటి విద్యలు కూడ తెలుసుకొనవలెను. ఇదేమి కష్టతరమైన విషయం కాదు. కొద్దిగా ప్రయత్నించిన కూడ త్వరగా నేర్చుకొనవచ్చును. ఈ విద్యలను గూర్చిన విషయాలు ప్రాథమిక పాఠ్యంశాల పుస్తకములలోనే లభించును. కావున నేర్చుకొనవలెయును. *(సేకరణ: విలువైన సూచనలు, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 5, పుట 584-585)* ఇంతే కాక నేటి కాలమునకు అనుగుణంగా, ప్రస్తుత పరిస్థితులను బట్టి ప్రశ్నలు మన మురబ్బీలతో అడుగబడును. దినపత్రికలు క్రమం తప్పకుండా చదవనందున ఆ విషయాలు తెలిసియుండవు. లేదా ఈ విషయాలపై అవగాహన కలిగియుండరు. తద్వారా ప్రపంచ ప్రజల దృష్టిలో చెడు ప్రభావము పడును. కొన్ని చోట్ల ఇటువంటి ఫిర్యాదులు అందును. అందుకే ప్రస్తుత పరిస్థితుల అవగాహన, ఆయా సమావేశాల గూర్చి కనీస సమాచారము తెలిసియుండవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఉదాహరణ ఇచ్చినారు. ఒక వ్యక్తికి ఇద్దరు కుమారులుండిరి. తన ధనమును అతడు వారికి పంచిపెట్టెను. చిన్న కుమారుడు తన మొత్తం ధనమును తీసుకొని దూరప్రాంతానికి వెళ్లిపోయెను. అక్కడ అతడు చెడు వ్యసనములలో తన ధనమును మొత్తము వృధా చేసెను. తుదకు ఒక వ్యక్తి వద్ద పశువుల కాపరిగా చేరెను. (మొత్తం దోపిడి అయినందున తుదకు అతనకి కూలి పని చేయవలసి వచ్చెను.) నా తండ్రి వద్ద పనిచేయుచున్న కూలీలందరికి పుష్కలంగా ఆహారము లభించుచున్నది. ఇక్కడ నేను కూలి పని చేసినను ఆకలితో బాధపడుచున్నాను. నన్ను కూడ తన కూలీలలో చేర్చుకొనమని ఎందుకు వేడుకొనకూడదని అతడు భావించెను. అనంతరం అతడు తన తండ్రి వద్దకు వెళ్లిపోయెను. తండ్రి అతన్ని చూచి చాలా ఆనందపడి, ఆలింగనము చేసుకొనెను. మనము భుజించుటకు, వేడుక జరుపుకొనుటకు ఒక మంచి బలమైన పశువును వధించమని కూలీలకు తండ్రి ఆదేశించెను. తరువాత రెండవ కుమారుడు వచ్చి, (అతనికి కూడ ధనము ఇచ్చియుండెను. అతడు తన వ్యాపారము చాలా మంచిగా చేస్తుండెను.) ధనమంతయు వృధా చేసి వచ్చిన వ్యక్తికి ఇంత మర్యాద చేయబడుచున్నదని, ఇన్ని సం॥ల నుండి నేను మీ సేవ చేయుచున్నాను, ఎన్నడు అవిధేయత వహించలేదు కాని నా మిత్రులతో ఆనందము జరుపుకొనుటకు నా కొరకు ఒక్క మేక కూడ వధించలేదు కాని నీ ధనమును మొత్తము చెడు వ్యసనములో వృధా చేసిన మీ ఈ కుమారుడు రాగానే ఒక పశువును వధించినావని తండ్రిని నిలదీసెను. అందుకు తండ్రి ఇట్లనెను. నీవు ఎల్లప్పుడు నా వద్దనే యున్నావు. నాదంతయు నీదే. కాని నీ సోదరుడు రాగానే ఎందుకు వేడుక జరుపుకున్నామనగా ఇతడు నిర్జీవిగా యుండి సజీవమయ్యెను. తప్పిపోయి ఇప్పుడు దొరికినాడు. కావున ఒక వ్యక్తి తప్పు చేసిన తరువాత తిరిగి అల్లాహ్ తఆలా వద్దకు వచ్చి ఆ అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లినచో అతడు తన పొరపాటును అంగీకరించును, అంగీకరించుచు పశ్చాత్తాపమును వ్యక్తపరచుచున్నప్పుడు నిశ్చయముగా అల్లాహ్ తఆలా అతని క్షమాపణను స్వీకరించును. గతము కంటే ఎక్కువగా అతన్ని కరుణించును.

*(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 12, పుట 375)*

అందుకే ఒక విశ్వాసి కూడ అల్లాహ్ తఆలా లక్షణములను అలవర్చుకొంటూ అల్లాహ్ తఆలా కూడ తనతో ఇలా వ్యవహరించవలెనని ఆశించినప్పుడు తన సోదరులు నిజమైన హృదయముతో తమ తప్పిదములను అంగీకరించుచు వచ్చినప్పుడు విస్మరించవలెను. వారి కొరకు దుఆ కూడ చేయవలెను. క్షమాపణ కొరకున్నను అల్లాహ్ తఆలా వారి తప్పిదములను క్షమించవలెనని, మమ్ములను క్షమించవలెనని దుఆ చేయవలెను. ఒక్కసారి ఒక విధముగా, మరోసారి మరో విధముగా కాకుండ మానవుని స్వభావం ఎల్లప్పుడు పటిష్టంగా యుండవలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి: ఒక సారి ఒక రాజు వంకాయ కూరను ఆరగించినప్పుడు చాలా రుచికరమనిపించెను. (అనేకులు ఈ కథను విని ఉండవచ్చును) ఆ రాజు దర్బారులో ప్రవేశించడంతోనే వంకాయ వంటకము చాలా మంచిదని పొగడసాగెను. అందుకు రాజు వెంట నున్న సహచరుడు వంకాయ లక్షణములను అనగా దాని రూపమును చూడుము ఎంత ఘనంగా ఉన్నదో, దాని తలపై చూడుము ఎవరో పచ్చని తలపాగను దానికి చుట్టినట్టు గలదు. నీలపు వర్ణము ఆకాశమునే తల దన్నినట్లు గలదు, మొక్కతో వ్రేలాడు దృశ్యమును చూసినచో రాజకుమారుడు ఊయల ఊగుచున్నట్లు కనిపించును. అని ఒక్కొక్కటిగా లెక్కించసాగెను. అంతేగాకా బయటికి కనిపించే అంశాలను కూడ ఒక్కొక్కటిని లెక్కింపజేసెను. ఈ పొగడ్తలు విన్న తరువాత రాజుకు వంకాయ వంటకాలపై మక్కువ పెరిగి కొన్ని రోజుల వరకు వంకాయ వంటకాలనే అధికంగా ఆరగించ సాగెను. వాస్తవానికి వంకాయ కూర వేడి స్వభావము కలిగి ఉంటుంది కావున అది కొన్ని రోజులలోనే రాజుకు దురదను కలిగించెను, ఈ విధముగా రాజు ఆనారోగ్యమునకు గురయ్యెను. దాంతో రాజు ఒక రోజు వంకాయ వంటకము మంచిది కాదని తెలిపెను. అందుకు ఆ సహచరుడు దాని చెడు లక్షణాలను లెక్కించ సాగెను, దాని రూపం చూచినచో నల్ల ముఖం వాడిలా ఉండును. నీలిపు వర్ణముగల కాళ్ళు, ఎవరో వ్రేలాడదీసినట్లు దాని కదలికలు యుండును. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారు ఇలా తెలిపిరి: ప్రతి వస్తువుకు కొన్ని మంచి లక్షణాలు, మరి కొన్ని చెడు లక్షణాలుండును. లోపాలు ఉండును. కావున ఆ సమయంలో ఆ సహచరుడు బయటకు కనపించే చెడు లక్షణాలన్నంటిని గూర్చి వర్ణించ సాగెను. వెంట కూర్చొను వారు కొందరు ఇదేమిటి, కొన్ని రోజుల క్రితం నీవు దీనిని పొగుడుచుండెవాడివి. నేడు దానిని దూషించుచున్నావు ఎందుకని నిజమును తెలుపుమని ప్రశ్నించగా నేను రాజుగారి జీతగాన్ని, వంకాయకు జీతగాన్ని కాను అని సమాధనం ఇచ్చెను.

*(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 10, పుట 77,78)*

ప్రపంచములో నేడు ముసల్మానుల పరిస్థిత కూడ ఈ విధముగానే కనిపించును. వారిని చూసిన తరువాత మనము గుణపాఠము నేర్చుకొనవలెయును. స్వభావం దృష్ట్యా మరియు నడవడికల దృష్ట్యా అందరికన్న ఎక్కువ పటిష్టత ముసల్మానులకే ఉండవలెయును. కాని దుర దృష్టవశాత్తు నేడు ముసల్మానుల స్వభావమే అందరికన్న ఎక్కువగా దిగజారినట్లు మనకు కనిపించుచున్నది. వీరు సత్యముపై నిలిచే ప్రసక్తియే లేదు. వీరు కేవలం పొగడ్తలకు పడిపోయేవారు, ఎక్కడ లాభం చేకూరునో అటువైపే మ్రొగ్గుచూపెదరు. నాయకుల పరిస్థితి ఇదియే, ప్రజల పరిస్థితి కూడ ఇలానే కలదు. సత్యంపై నిలబడడం అనగా మంచి ఏమిటో, చెడు ఏమిటో ముందుగా పరిశీలించి, ఆ తరువాత తమ న్యాయబద్ధమైన సలహాలను, సూచనలను, అందించాలి.

అదే విధముగా అల్లాహ్ తాలాతో అనుబంధము ఏర్పర్చుకొను విషయంను గూర్చి నేను మీకు తెలియపరిచెదను, అల్లాహ్ తాలాతో అనుబంధము ఏర్పర్చుకున్నచో మన సమస్యలకు సరైన పరిష్కారం లభించును. ఈ అనుబంధము దైవభీతితోనే కలుగును. అంతేగాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి అహ్మదీయులుగా పరివర్తనం చెందిన మనము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు అనుగుణముగా మన జీవనంను కొనసాగించవలెయును. కావున మనము ఆ జీవనంను కొనసాగించుటకు అల్లాహ్ వైపే మోకరిల్లవలెయును. అతనితోనే అనుబంధమును ఏర్పర్చుకొనవలెయును. ప్రాపంచిక సాధనాల వలన మనకు ఏనాడు విజయం చేకూరదు. అందుకే మనలో దైవభీతి, దైవభక్తి ఉన్నచో, ఒకవేళ లేనిచో వాటిని మనలో కల్గించుకున్న రోజే మనము మన లక్ష్యసాధనలో సఫలీకృతులమగుదుము. ఈ స్థితి నెల కొనినచో దైవదూతలు కూడ మన మార్గంను సుమగం చేయుదురు. (ఇన్షా అల్లాహ్ తాలా)

కావున మనలోని ప్రతి ఒక్కరు దైవభీతిని, దైవంతో అనుబంధమును ఏర్పర్చుకొనుటకు ప్రత్యేక శ్రద్ధను చూపవలసి యున్నది. ప్రపంచపు సంబంధాల వలనే ఒకరికి మరొకరి ద్వార ప్రయోజనం చేకూరుటను మనము చూసినప్పుడు అల్లాహ్ తాలాతో అనుబంధము ఏర్పర్చుకొను వారికి వేల, లక్షల రెట్లు అధికంగా అతడు ప్రయోజనంను చేకూర్చుననే విషయంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కథను ఈ విధముగా తెలిపెను. ఒక వ్యక్తి ఒక ప్రయాణానికి వెళ్ళుచు తన కొంత ధనమును ఒక న్యాయాధికారి (ఖాజి) కి భద్రపర్చమని ఇచ్చెను. చాలా కాలం తరువాత అతను తిరిగి వచ్చెను. తన ధనమును తీసుకొనుటకు ప్రయత్నించగా ఆ న్యాయాధికారి సంకల్పం మారిపోయెను. అందువలన ఆ న్యాయాధికారి నీవు ఏమి మాట్లాడుచున్నావు, సరిగా గుర్తు తెచ్చుకో ఎక్కడి ధనం, ఎంత ధనం, నీవు నా వద్ద ఎప్పుడు దాచుకొన్నావని గద్దించసాగెను. ఆ వ్యక్తి వ్రాత పూర్వకమైన ఏ ఆధారమును ఆ న్యాయాధికారి నుండి తీసుకోలేదు. న్యాయాధికారి వ్యక్తిత్వం చాలు అని ఆలోచించుకొనెను. కాని ఆ న్యాయాధికారియే ఆ వ్యక్తిని ఒకవేళ నీవు నా వద్ద ధనంను దాచినచో అందుకు తగిన ఆధారమును చూపుము, లేదా ఏదైన పత్రమును చూపుము, లేదా మరెవరినైన సాక్ష్యము కొరకు తీసుకరమ్ము అని వాదించసాగెను. ఎన్నో విషయాల ద్వారా గుర్తుచేయుటకు ప్రయత్నించిన కూడ వాటినన్నింటిని తిరస్కరిస్తు, నీవు నాకు ధనం ఇవ్వలేదు అని, నీకు మతి భ్రమించినదని, నీవన్ని వట్టి మాటలే అని దాటవేయడం జరిగినది. చివరికి ఆ వ్యక్తి రాజ దర్బారులో పిర్యాదు చేసెను. అందుకు రాజు గారు న్యాయపరంగా నేను నీకు ఎలాంటి సహాయం చేయలేను. పైగా నీవద్ద ఎలాంటి ఆధారాలు, సాక్షాలు, వ్రాత పూర్వకంగా లేనందున నీకు వ్యతిరేకంగా తీర్మానం చేయవలసి ఉంటుంది. కాని నేను ఒక ఉపాయం చెప్పెదను, దానిని నీవు అనుసరించుము, ఒక వేళ నీవు సత్యవంతుడవే అయినచో నీకు తప్పకుండ ప్రయోజనం చేకూరునని సలహా ఇచ్చెను. ఫలాన రోజున నా యాత్ర వారి పట్టణంలో మరియు ఆ న్యాయాధికారి వీధిలో కొనసాగును, ఆ న్యాయాధికారి కూడ కార్యానిర్వాహణకై వీధిలోకి వచ్చును. నీవు కూడ ఆ రోజున ఆ న్యాయాధికారి సమీపంలోనే నిలబడి ఉండుము. అప్పుడు నేను నీ సమీపమునకు చేరుకోగానే నీతో కలగొలుపు తనంగా చాలా కాలం నుండి కలవడం లేదని, నన్ను కలవడానికి ఎందుకు రావడం లేదని మాట్లాడుతుంటాను. అందుకు నీవు నేను కొన్ని సమస్యలతో సతమత మగుచున్నాను, అందువలనే నేను రాలేక పోవుచున్నాను అని సమాధనం చెప్పమని ఆ రాజు సలహానిచ్చెను. అందుకు ఆ వ్యక్తి కూడ రాజు సలహా మెరకే నడుచుకొనెను. ఆ రోజు రాజు యాత్రకు వచ్చె సమయంలో ఆ వ్యక్తి

ఆ న్యాయాధికారికి సమీపంలోనే నిలబడెను. ఆ రాజు వచ్చిరాగానే న్యాయాధికారిని వదిలి ముందుగా ఆ వ్యక్తితోనే కలగొలుపు తనంతో మాట్లాడడం ప్రారంభించెను. నీవు ఎక్కడికి వెళ్ళినావు? చాలా కాలం నుండి కలవడమే లేదు ఎందుకు? అని ప్రశ్నించసాగెను. అందుకు ఆ వ్యక్తి తన ప్రయాణంను గూర్చి వివరించెను. అలా అయినచో కనీసం తిరుగు ప్రయాణంలోనైన నన్ను కలువవచ్చును కదా? అని మరల ప్రశ్నించెను. అందుకు నేను కొన్ని సమస్యలతో సతమత మవుచున్నాను, కొన్ని వసూల్లు మిగిలియున్నవి, అని ఆ వ్యక్తి సమాధానం ఇచ్చెను. అందుకు ఆ రాజు లేదు లేదు నీవు నన్ను తప్పక కలవ వలసి ఉండవలసినది. నీ పని ముగించుకొని త్వరగా వచ్చి నన్ను కలవని చెప్పి ఆ రాజు యాత్రను ముందుకు కొనసాగించెను.

ఆ రాజు తన యాత్రను ముందుకు కొనసాగించిన వెంటనే ఆ న్యాయాధికారి ఆ వ్యక్తి వద్దకు వచ్చి నీవు ఆ రోజు నా వద్దకు వచ్చి ఏదో సొత్తు గూర్చి మాట్లాడుచుంటివి. నేను వృద్ధుడినైనాను, నాకు జ్ఞాపక శక్తి తగ్గిపోవుచున్నది. నాకు గుర్తుకు రావడం కొరకు కొన్ని ఆనవాళ్ళు చెప్పుమనెను. అందుకు ఆ వ్యక్తి గతంలో ఖాజికి చెప్పిన ఆనావాళ్ళనే మరోసారి చెప్పెను. అందుకు అతను ఓ ఓ ఆ రంగు గల సంచియా, అది నీదేనా? అది నా వద్దనే ఉన్నది. వచ్చి తీసుకవెళ్ళుము అని ఆ సంచిని తీసుకవచ్చి ఇచ్చెను. ఈ కథను వినిపించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపిరి: ప్రపంచపు వ్యతిరేకతను గూర్చి ఎందుకు భయపడాలి. పెద్ద పెద్ద సైనికాధికారులే ఖడ్గాలు, భారుదులతోనే నష్టాన్ని కలిగించెదరు. వాస్తవానికి అవి అన్నియు మన అల్లాహ్‌యే. ఒకవేళ అతడే మీరు ఇటు వైపు దాడులు చేయకండని ఆదేశించినచో మరెవరు దాడులు చేయగలరు. అందుకే ఎల్లప్పుడు భక్తుడు భగవంతుడితోనే స్నేహం చేయవలెయును. అతనినే ప్రేమించవలెయును. భయం కల్పించుట వలన లేదా మరణం వలన లేదా ఇతరులను వధించడం వలన మనము సాఫల్యము పొందలేము. అభివృద్ధి చెందదలచినచో మనలను మనము అల్లాహ్‌కు సమర్పించుకొనవలెయును. అతడు మనలను ఎటువైపు తీసుకవెళ్ళదల్చినో మనము అతనిని అనుసరించవలెయును.

*(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 15, పుట 274-275)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజమైన విశ్వాసుడైన ఒక స్వచ్ఛమైన మిత్రుని కథ వినిపించేవారు. ఒక ధనికుడికి ఒక కుమారుడు గలడు, అతనికి చెడు సహవాసం గల మిత్రులు గలరు. వారందరు తిరుగుబోతులు, తండ్రి తన కుమారుడికి వారు స్వచ్ఛమైన మిత్రులు కారు అని, వారందరు కేవలం అత్యాశతో నీతో స్నేహం చేస్తున్నారని ఎన్నో మార్లు చెప్పెను. కాని ఆ కుమారుడు పట్టించుకునే వాడు కాదు. పైగా తన మిత్రులు స్వచ్ఛమైన వారని, తన కోసం ప్రాణాలను సైతం దారపోయడం కొరకు సిద్ధముగా ఉంటారని, జీవితంలోనే ఏనాడు నీకు సరైన మిత్రుడు లభించలేదని, అందుకే అందరిని నీవు ఒకే దృష్టితో చూస్తున్నావని ఎగతాళి చేసేవాడు. అందుకు తండ్రి ఈ రోజులలో స్వచ్ఛమైన మిత్రుడు లభించడం చాలా కష్టమని, జీవితం మొత్తంలో తనకు కేవలం ఒక్కడే స్వచ్ఛమైన మిత్రుడు లభించాడని మరొక సారి తెలిపెను. కాని ఆ కుమారుడు ఏమి పట్టించుకునేడి వాడు కాదు. కొంత కాలం తరువాత ఆ కుమారుడు తండ్రిని కొంత ధనమును ఖర్చు కోసం ఇవ్వమని అడుగెను. దీనినే అదునుగా తీసుకొనిన తండ్రి తన కుమారునికి తన మిత్రుల వాస్తవం తెలిసి రావడం కొరకు తన కుమారుడికి ఈ విధముగా సమాధానమిచ్చెను. నా వద్ద నీ ఖర్చుల కోసం ఎలాంటి ధనం లేదు. వెళ్ళి నీ మిత్రులను సహాయం కోరుము అని సలహా ఇచ్చెను. ఎప్పుడైతే అతని మిత్రులకు తన తండ్రి సహాయం చేయడం లేదని తెలిసినదో ఆ నాటి నుండి వారు అతనిని కలుసుకోవడం మాన వేసిరి. చివరికి కోపం వచ్చి తానే స్వయంగా తన మిత్రుల ఇంటికి వెళ్ళడం జరిగినది. తాను ఏ మిత్రుని ఇంటికి వెళ్ళిన ఆ మిత్రుడు ఇంట్లోనే ఉండి కూడ ఇంట్లో లేదని కబురు పంపేవాడు. మరికొందరైతే ఇంట్లోనే ఉండి కూడ మరో ప్రాంతానికి వెళ్ళినట్లు లేదా అనారోగ్యంనకు గురి అయినట్లు కబురు పంపించేవారు. చివరికి ఒక రోజు పొందంతా మిత్రుల కోసం ప్రయత్నించగా ఏ ఒక్కరు కూడ తనను కలుసుకొనుటకు ముందుకు రాలేకపోయిరి. రాత్రి వేళ ఇంటికి చేరు కోగానే నీ మిత్రులు నీకు సహాయం చేసినారా అని తండ్రి ఆ కుమారిడిని ప్రశ్నించెను, అందుకు ఆ కుమారుడు నా మిత్రులందరు విశ్వాస ఘాతకులు, ప్రతి ఒక్కరు ఒక్కొక్క కథను వినిపించి తప్పించుకున్నారు. అని సమాధానమిచ్చెను. అప్పుడు ఆ తండ్రి నేను ముందే చెప్పానుగా నీ మిత్రులలో ఎవ్వరు కూడ స్వచ్ఛమైనవారు లేరని, మొత్తమునకు నీకు కూడ తెలిసి వచ్చినది నీ మిత్రులు ఎలాంటి వారో అని సర్దిచెప్పెను. పదా నేను నా స్వచ్ఛమైన మిత్రుడిని నీకు చూపించెదను అని తన కుమారుడిని వెంట తీసుకెళ్ళెను. అతని మిత్రుడు ఒక సైనికుడు, సమీపంలోనే ఉద్యోగం చేయుచున్నాడు. తండ్రి కొడుకులు అతని ఇంటికి చేరుకొని తలుపును కొట్టగా నేను వస్తున్నాను అని సమాధానం వచ్చెను. ఆ తరువాత చాలా సమయం తీసుకొనేను, కాని తలుపులు తెరుచువారు ఎవ్వరు రాకుండిరి. కుమారిడి హృదయంలో ఎన్నో ఆలోచనలు పరిభ్రమించ సాగెను. అతను తన తండ్రితో తండ్రి ! నీ మిత్రుడు కూడ నా మిత్రుని వలే ఉన్నాడని తన అభిప్రాయంను తెలిపెను. అందుకు తండ్రి కొద్దిసేపు సహనం పాటించుమని సమాధానం ఇచ్చెను. మరికొంత సమయం గడిచిన తరువాత అతను భయటికి వచ్చెను. అతనితో పాటు ఒక ఖడ్గం, ఒక సంచి, మరియు తన భార్యతో బయటికి వచ్చెను. తలుపులు తెరవడంతోనే క్షమించండి రావడం ఆలస్యం అయినది. నేను త్వరగా రాలేకపోవుటకు గల కారణం ఏమనగా: మీరు వచ్చి తలుపు కొట్టగానే నేను ఇంత రాత్రి వచ్చినావు, నీకు ఏ అవసరమొచ్చినదో, సాధారణ విషయమైనచో మరొకరిని పంపించేవాడివి, కాని నీవే స్వయంగా రావడాన్ని ప్రమాదంగా భావించి ఈ మూడు వస్తువులను వెంట తీసుకొని వచ్చితిని అని అనెను. నీ ఇంట్లో ఏదైన సమస్య వచ్చి ఉండ వచ్చునని సహాయం కొరకు నేను నా శ్రీమతిని వెంట తీసుక వచ్చాను, ఆలస్యంనకు గల కారణం నేను ఒక సంవత్సరము నుండి దాచిపెట్టిన ధనంను భూమిలో నుండి త్రవ్వి తీసుకొని వచ్చుటలో ఆలస్యం అయినది. అంతేగాకా మరేదైన ప్రాణాపాయం వచ్చి ఉండవచ్చునని భావించి రక్షణ కొరకు ఈ ఖడ్గంను తీసుకొని వచ్చాను. తద్వారా అవసరమైనచో నా ప్రాణాన్ని కూడ పనంగా పెట్టవచ్చును కదా!. నీవు ధనికుడవు నీకు ఏదైన నష్టం వాటిల్లి ఉండవచ్చును అందుకని ఈ ధనాన్ని తీసుకొని వచ్చాను. తద్వారా నీకు ఆర్థిక సహాయం చేకూర్చవచ్చును. అంతేగాకా మీ ఇంట్లో మరెవరికైన అనారోగ్యంగా ఉండవచ్చును వారికి సేవలు చేయుటకై నా శ్రీమతిని వెంట తీసుకవచ్చాను అని సమాధానం ఇచ్చెను. అప్పుడు ఆ ధనిక వ్యక్తి చూడు మిత్రమా! ప్రస్తుతం నాకు ఎలాంటి సహాయం అవసరం లేదు. నాపై ఎలాంటి కష్టం రాలేదు కూడ. నేను కేవలం నా కుమారుడికి గుణపాఠం నేర్పడం కొరకు మాత్రమే ఇక్కడికి తీసుకొని వచ్చాను అని సమాధానం ఇచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథను వినిపించి, ఇలా సెలవిచ్చిరి: స్వచ్ఛమైన మిత్రుడు ఇలా ఉంటాడు. ఇంతకు మించి స్వచ్ఛమైన స్నేహం మానవులు అల్లాహ్ తాలాతో చేయవలెను. అంతేగాక ధన, మాన, ప్రాణ త్యాగానికి కూడ ఎల్లప్పుడు సిద్ధంగా ఉండవలెను. ఏ విధముగానైతే మిత్రుడు ఒకసారి వింటాడు, మరోసారి వినిపించుకుంటాడు. అదే విధముగా మానవుడు ఎల్లప్పుడు స్వచ్ఛమైన హృదయంతో, మనస్ఫూర్తిగా త్యాగాలు చేస్తునే ఉండాలి. అల్లాహ్ తాలా మనవుని అనేక కోరికలు తీర్చుతుంటాడు. రాత్రింభవళ్ళు మనము అతడు అనుగ్రహించిన వాటితో లాభాలు పొందుతూనే ఉంటాము. మన శ్రేయస్సు కొరకు, మన ప్రయోజనం కొరకు తయారు చేసిన వాటిని మనము ఉపయోగించుతూనే ఉన్నాము. చివరికి మనకు ఏ హక్కు ఉన్నదని మనము వాటిని ఉపయోగించుకొనుచున్నాము. అల్లాహ్ తాలా మన కోరికలను ఎన్నింటికి తీర్చడం లేదని ఒకటి రెండు కోరికలు తీర్చక పోవడంతో మనము అతనిని గూర్చి చెడుగా భావించుకొనుచుంటాము. వాస్తవానికి మనము సు:ఖాలలో, కష్టాలలో ఒకే విధముగా ఉండవలెను.

*(సేకరణ: అన్వారుల్ ఉలూమ్ సంపుటి18, పుట 382-384)*

కావున సమాజుల హక్కులు చెల్లించని వారు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇస్తాము ప్రతిజ్ఞను పూర్తి చేయనివారు పరిశీలించుకోవలెను. అహ్మదియ్యత్ వలన ఇక్కడికి వచ్చినవారు, ఇక్కడికి వచ్చి పౌరసత్వము లభించన తరువాత మరచిపోయినారు. ఇటువంటి వారు అధికాధికముగా జమాఅత్ సేవకు ముందుకు రావలెను. కాని కొన్ని సందర్భాలలో వారు అభ్యంతరాలు కూడ వ్యక్తం చేస్తారు. ఇలాంటివారు స్వచ్ఛమైన భక్తులు కారు, స్వచ్ఛమైన విశ్వాసులు కారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు కష్టాలలో కూడ, సుఖాలలో కూడ ఎల్లప్పుడు ఒకే విధముగా ఉండవలెను. మరియు ఉన్నత లక్షణాలను ప్రదర్శించవలెను. అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఎల్లప్పుడు అతని ఆస్థానంలోనే త్యాగాలు చేయుటకు సిద్ధంగా ఉండవలెను.

స్వచ్ఛమైన మిత్రుడు తన హక్కును నెరవేర్చినట్లు నేను ఇంతకు ముందు కథలో తెలిపినట్లు, ప్రవక్తలపై, దైవ సన్నిహితులపై ఏ విధముగా పూర్తి అవుచున్నదో తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఈ విధముగా తెలిపిరి: ప్రేమ ఉన్నచోట సాక్ష్యమును ఎవ్వరు అడుగరు. అచట మానవుడు ప్రథమముగా అనుసరించెదను అని ప్రతిజ్ఞ చేసి ఆ తరువాత ఆ ప్రతిజ్ఞను ఎలా పూర్తి చేయాలి అని ఆలోచించును. ఈ స్థితియే ప్రవక్తలకు ఉండును. అందుకే ఎప్పుడైతే అల్లాహ్ తాలా నుండి మొదటి వాక్యము అవతరించునో,

అప్పుడు వారి హృదయంలో ఎంతగా ప్రేమ నిండుననగా వారు ఎలాంటి నిదర్శనమును అడుగరు. అంతేగాకా అల్లాహ్ వాక్యము వారి చెవులకు వినిపించినచో వారు ఓ దేవుడా! నీవు మాతో పరిహాసం ఆడుచున్నావా! అని ప్రశ్నించరు. మేమెక్కడ ? ఈ దైవ కార్యమెక్కడ ? అని ప్రశ్నించరు. కేవలం ఓ దేవుడా ! నీ ఆజ్ఞా, అని ఆ కార్య నిర్వాహన కొరకు నడుం భిగించెదరు. ఆ తరువాతనే మనము ఏమి చేయాలని ఆలోచించెదరు. ఈ విధానమునే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గార్లు అనుసరించితిరి. ప్రపంచ మార్గదర్శనం కొరకు నడుం భిగించుము అని అల్లాహ్ తాలా ఆదేశించగానే వారు వెంటనే ఉపస్థితులము అని నిలుచుండిరి. ఆ తరువాతనే ఈ కార్యమును ఎలా కొనసాగించ వలెనని ఆలోచించిరి. నేటి నుండి 50 సంవత్సరములకు పూర్వపు (అప్పుడు వారు 50 సం॥ రాలు అనిరి కాని నేటికి 125 లేదా 126-127 సం॥రాలు అవుచున్నది) ఆ చీకటి రాత్రులు ఏవైతే రాబోవు కాలంలో విప్లవానికి మూల కారణమగునో, రాబోవు కాలంలో ఉద్భవించు ఒక నూతన ప్రపంచానికి మూల కారణమగు ఆ రాత్రిని తలచుకున్నచో మనకు ఆ శుభప్రదమైన దినములు ఎలా లభించినవో అర్థం అవును. చాలా జనులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రాక కోసం ఎదురు చూచుచూ, ఎదురు చూచుచూ తమ ప్రాణాలు కోల్పోయిరి. కాని వారిని స్వీకరించిన వారు మాత్రమే ఈ వాస్తవాన్ని గ్రహించగలరు. వీరు విజయము, సాఫల్యము పొందుటకు గల కారనము కేవలం ఆ చీకటి రాత్రుల ఫలితమే, ప్రపంచము గుర్తించని, ప్రపంచ సాధానాలు లేని ఒకే ఒక వ్యక్తిని ప్రపంచ మార్గదర్శనం కొరకు నడుం బిగించమని అల్లాహ్ తాలా ఆదేశించగానే నేను నడుం భిగించాను ఓ అల్లాహ్ అని నిలబడెను. ఈ విధేయతనే, ఈ అభిమానమునే అల్లాహ్ ఇష్టపడెను. అందుకే అతను తన అనుగ్రహములతో, కరుణతో అతనిని సత్కరించెను. ఆనందపడడం, రోధించడము అనేవి దైవ కార్యములో లేనివి. అల్లాహ్ తాలా ఆనందించడు, రోధించడు. కాని ప్రేమ పూర్వక సంభాషణలలో, వాక్యాలలో ఇలాంటి గుణాలు మనకు కనిపించుతూనే ఉంటాయి. హదీసులలో మనకు కనువిందుచేసినట్లు ఒక అనుచరుడు ఒక అతిథికి సేవలు చేసినప్పుడు అల్లాహ్ తాలా అతని సేవలకు సంతోషించెను, ఆనందించెనుజ

*(బుఖారి: హదీసు సంఖ్య 3798).*

మరల ఇలా తెలిపెను ఒకవేళ దేవునికి రోధించుట సాధ్యమైనచో, నవ్వడం సాధ్యమైనచో, నేను ప్రపంచ మార్గదర్శనం కొరకు నిన్ను ఎన్నుకొన్నాను అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో తెలిపినప్పుడు వారు వెంటనే ఈ కార్యము ఎలా పూర్తి అవును అని ఆలోచించకుండానే నేను సిద్ధముగానే ఉన్నాను అని సమాధానం ఇచ్చినప్పుడే, అల్లాహ్ తాలాకు రోధించడం సాధ్యమైనచో వెంటనే రోధించేవాడు. ఒకవేళ అతను ఆనంధించేవాడే అయినచో తప్పక ఆనందించును. అతడు ఎందుకు నవ్వుకొనుననగా ప్రపంచమునకు పోటీగా ఈ బలహీనుడు, ఈ నిస్సహాయుడు ఎలా నిలబడునని నవ్వుకొనును. ఒక వేళ రోధించ దలచినచో ఇతడు నాపై ఎంత ప్రేమను పెంచుకున్నాడో అని రోధించును. ఈ స్వచ్ఛమైన ప్రేమయే అల్లాహ్ తాలాకు ఇష్టమును కల్గించినది. ఈ విధమైన స్వచ్ఛమైన ప్రేమయే ప్రపంచములో ఫలితమును ఇచ్చును. ఆ తదుపరి నేను ఇంతకు పూర్వం వినిపించిన ఒక ధనిక, ఒక పేద మిత్రుని కథను వినిపించెను. మానవుడు ఇలాంటి కథను విన్నచో తప్పకుండ తన మనస్సులో మార్పును కలిగించుకొనును. కాని ఆ మిత్రుల స్నేహం ఒక ప్రవక్త, మరియు అల్లాహ్ మధ్య గల మిత్రుత్వమును మించినది కాదు. అచట అడుగడున కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చును, అడుగడుగున త్యాగాలు చేయవలసి వచ్చును. అందుకే ప్రవక్తల సమాధానం అల్లాహ్ తాలాకు ఆ పేద మిత్రుడు తన ధనిక మిత్రునికి ఇచ్చిన సమాధానం కన్న విలువైనది, ఒకవేళ వాస్తవంగా చూసిన, ఒక కథ ప్రకారంగా చూసిన కూడ ఆ పేద మిత్రుని సమాధనంను పరిశీలించినచో నవ్వు వచ్చును. ఎందుకనగా ఆ ధనికుని వద్ద పదుల సంఖ్యలో సేవకులు ఉండగా ఇతని భార్య వారిని కాదని మరే రకమైన సేవ చేయగలదు. అదే విధముగా అతడు లక్షలు గల వ్యక్తి అయినప్పుడు అతనికి వందల రూపాయాలు ఏ విధముగా సహాయం చేకూర్చును. అంతేగాకా అతని వద్ద చాలా మంది రక్షకులు ఉండవచ్చును అలాంటి సమయంలో ఇతని ఖడ్గం ఏ విధముగా సహాయంను అందించును. కాని ప్రేమ వలన అతను నా ఖడ్గం ఏ ప్రయోజనాన్ని చేకూర్చగలదని, నా ఈ కొద్ది పాటి ధనం ఏ ప్రయోజనం చేకూర్చునని, మరియు తన భార్య ఏ విధముగా సేవలు అందించ గలదని ఆలోచించుకోలేదు. అతను కేవలం తన వద్ద ఉన్నదంతయు అతనికి సమర్పించవలెనని మాత్రమే ఆలోచించెను. ఎప్పుడైతే ప్రేమ తన పూర్తి ప్రభావమును చూపించునో అప్పుడు తెలివి తేటలు ఏ మాత్రం పని చేయవు. ప్రేమ తెలివి తేటలను ప్రక్కకు నెట్టి వేస్తుంది. ప్రేమ ఆలోచనలను ప్రక్కకు నెట్టి వేస్తుంది. ఏ విధముగానైతే ఒక గ్రద్ద కోడి పిల్లలను ఎత్తుకపోవుటకు ప్రయత్నించగా కోడి తన పిల్లలను తన రెక్కల క్రింద ప్రోగు చేసి దాచుకొనునో చివరికి ఆ ప్రేమ కూడ వారిని కప్పి వేయును. కొన్ని కొన్ని సందర్భాలలో ఆ ప్రేమ ఎలాంటి పనులు చేయించుననగా చూసేవారందరు అతనిని పిచ్చివారందరు. కాని వాస్తవానికి ఆ ప్రేమ ప్రపంచీకులందరి తెలివితేటలకన్న చాలా విలువైనది. అంతే గాకా వారి ఒక్క పనియే ప్రపంచీకులందరిని మంత్రముగ్ధులుగా చేయును. ఎందుకనగా స్వచ్ఛమైన తెలివి తేటలు ప్రేమ వల్లనే జన్మించుతాయి. నేను భూమి ఆకాశాలను పుట్టించిన వాడిని, నేనే గౌరవమును, కీర్తి ప్రతిష్టలను చేకూర్చే వాడిని, నేనే చక్రవర్తులను యాచకులుగా, యాచకులను చక్రవర్తులుగా చేసేవాడిని, నేనే రాజ్యాలను కూల్చేవాడిని, నేనే రాజ్యాలను కాపాడేవాడిని, నేనే ధనమును ఇచ్చే వాడిని, నేనే ధనమును తీసుకునేవాడిని, నేనే సంపదను ఇచ్చే వాడిని, నేనే సంపదను నాశనం చేసే వాడిని, అని దేవుడు స్వయంగా ఒక ప్రవక్తకు తెలిపి భూ ఆకాశములకు అధికారి అయిన, ఈ సృష్టికే ప్రాణాదాతయైన అల్లాహ్ ఒక సామాన్యుడిని, ఒక నిస్సహాయుడిని, ఒక పేద వాడిని సహాయంను కోరినచో, నాకు సహాయం అందించమని వేడుకున్నచో, ఆ బలహీనుడు, నిస్సహాయుడు తెలివిని ప్రదర్శించ లేడా? అతడు ఓ దేవుడా! నీవు ఏమి అడగుచున్నావు? నీకు సహాయం కావాలా? అని ప్రశ్నించడు. అతడు కేవలం తన బలహీనమైన శరీరంతోనే, నిస్సహాయ స్థితిలోనే, నిలబడి నేను సిద్ధంగా ఉన్నాను అని సమాధానం ఇచ్చును. ఎవరు వీరి ఈ ప్రేమ పూర్వక ఉద్రేకాలను అర్థం చేసుకోగలరు. కేవలం ప్రేమాభిమానాల నుండి కొంచమైన భాగాన్ని పొందిన వారే దీనిని అర్థం చేసుకోగలరు. నేను ముందుగానే తెల్పినట్లు నేటి నుండి 50 సం॥రాలకు పూర్వం (అనగా నేటి నుండి 126 సం॥రాలకు పూర్వం) ఆ దైవమే మరల ఈ పిలుపును పిలిచెను. అంతేగాకా ఖాదియాన్ మారు మూల ప్రాంతములోని ఒక వ్యక్తిని తనకు సహాయంను అందించమని కోరెను. నన్ను ప్రపంచములో నీచుడిగా చూచుచున్నారు. ప్రపంచములలో నాకు ఎలాంటి గౌరవము లేదు. ప్రపంచములో నన్ను తలచుకొనే వారు ఎవ్వరు లేరు. నేను నిస్సహాయుడిని, ఓ నా భక్తుడా నాకు సహాయం అందించుము. అందుకు ఆ వ్యక్తి నన్ను సహాయం కొరకు పిలిచేవారు ఎవ్వరు అని ఆలోచించలేదు. పిలిచిన వారు ఎవరని, అతడు ఎవరిని సహాయం కోరుచున్నాడని ఆలోచించలేదు. నన్ను పిలిచేవారు సర్వ శక్తి మంతుడు, నేను అతనికి ఏ విధముగా సహాయం చేయగలను అని ప్రశ్నించుకోలేదు. దేవుని ప్రేమ అతని హృదయంలో ఒక అగ్ని రాజేసినది. ఆపై దైవ సందేశము అందడంతో ఆ అగ్ని రాజేసుకన్నది. ఆ అభిమానంతో మరేమి ఆలోచించకుండ ఉద్రేకంతో నడుం బిగించెను. మరియు ఓ దేవుడా నేను సిద్ధంగా ఉన్నాను, నీ ధర్మం చెడిపోకుండ రక్షించెదను అని సమాధానం ఇచ్చెను.

*(సేకరణ: అల్‌ఫజల్, జనవరి 25, 1940,*
*సంపుటి 28, సంచిక 15, పుట 8-10)*

నేడు మనము దైవ ప్రేమలో లీనమైపోవలెను. అల్లాహ్ తఆలా సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయు ప్రతిజ్ఞ చేసి నిలబడిన వ్యక్తిని నమ్మినట్లు మనము ప్రకటింతుము. అల్లాహ్ తఆలా ప్రియమైన సందేశహరుడు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని బైఅత్ దావాలో వచ్చినట్లు ప్రకటింతుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాకతో అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తి అయినట్లు, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి అయినట్లు, ఇస్లాం తన ద్వితీయ ప్రచార కాలములో ప్రవేశించినట్లు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇప్పుడు ప్రపంచ కోణములకు చేరునని నేడు మనము నమ్మినచో, వారి కార్యములో సహాయులుగా చేరుతామని వారితో బైఅత్ ప్రతిజ్ఞ మనము చేసినచో మనము మన సర్వ శక్తులతో వారి పిలుపును అంగీకరించుచు ముందుకు రావలెను. తమ ప్రేమను అల్లాహ్ తఆలాతో, అతని ప్రవక్తతో కూడ, అతని మసీహ్‌తో కూడ బహిర్గతపరచవలెను. తమ స్థితులలో పవిత్ర మార్పులు కల్పించుకోవలెను. తమ విశ్వసనీయత ప్రమాణములను పై స్థాయికి చేర్చవలెను. ఆ పేద మిత్రుడు తన ధనిక మిత్రుని కొరకు సిద్ధముగా యున్నట్లు ప్రతి త్యాగము కొరకు సిద్ధముగా యుండవలెను. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR : MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 31 March 2016 Issue No.4

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

( 2 పేజి తరువాత)

ఢాలు వెనుక ఉన్నంతకాలం రక్షణలో ఉంటారు. లేదంటే ప్రపంచ కుట్రలు మిమ్ము తునాతునకలు చేయును.

సాధారణ ముస్లిం ఈ పరిస్థితులను గమనించినప్పుడు ఈ దీనావస్థ నుండి బయటపడు మార్గమేమిటని ఆలోచించును. ఇలా ఆలోచించు ముసల్మానులకు తెలుపునది ఏమనగా ఖురాన్ మజీద్‌లో పేర్కొన్న అల్లాహ్ వరము, త్రాడును దృఢంగా పట్టుకోవాలి. హజ్రత్ ఇమామ్ మెహ్దీ (అ.స) ఖలీఫా బైఅత్ చేసి అల్లాహ్ త్రాడును అందుకోవాలి. ఖిలాఫత్‌తో ఏకమై సంపూర్ణ విధేయత చూపాలి. దీనినే సయ్యద్‌నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ (ర.జి) ద్వారా ముసల్మానులకు ఉపదేశించిరి.

ముసల్మానుల జమాత్, వారి ఇమామ్‌తో కలిసి ఉండుము. హుజైఫా ఇట్లు అడిగెను. ఓ అల్లాహ్ ప్రవక్తా వారి జమాత్, ఇమామ్ లేకున్నచో ? ఇట్లు తెలిపిరి. వారి వర్గములతో దూరముండుము. ఏదైనా చెట్టు వేళ్ళను తింటూ ఆ స్థితిలోనే మరణం ఆసన్నమైననూ సమ్మతమే.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ముసల్మానుకు ఇలా ఉపదేశించిరి. ఓ ముసల్మానులారా మీరు మీ ఇస్లాం, విశ్వాసాన్ని రక్షించుకోవాలన్నచో జమాత్, ఇమామ్‌తో కలిసి ఉండవలెను. లేనిచో ఇస్లాం వ్యతిరేకుల కుట్రలు, పన్నాగాలు మిమ్ము ఆధ్యాత్మికంగానూ, భౌతికంగానూ తునాతునకలు చేయును. కావున హజ్రత్ ఇమామ్ మహ్దీ (అ.స) ఇట్లు ప్రకటించిరి. “నేను ఈ కాలపు ఆశయ స్థానాన్ని నన్ను చేరువారు దొంగల, దోపిడీదారుల, క్రూర మృగాలతో రక్షించబడుదురు. నా ఆశయానికి చేరని వారికి ప్రతి చోట మరణమే పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు” (రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 34).

సయ్యద్‌నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించి అనుసరించాలను కోరిక గల ప్రతి ముసల్మాను హుజూర్ (స) ఆజ్ఞ ప్రకారం ప్రస్తుత కాలములో “అల్‌ఖులఫాఉ రాషిదీన్ అల్‌మెహ్దీయ్యీన్” బైఅత్ చేయాలి. ఎందుకనగా రసూల్ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి.

ఒకరి బైఅత్ చేయకుండానే మరణించు వాని మరణము దుష్ట మరణమగును.

సయ్యద్‌నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞను వారి సహాబాలు గ్రహించి వారి మరణానంతరం హజ్రత్ అబూబకర్ (ర.జి) హస్తముపై బైఅత్ చేసిరి. ముహమ్మద్ (స.అ.స) బైఅత్ చేసిన తరువాత మళ్ళీ హజ్రత్ అబూబకర్ (ర.జి) హస్తముపై బైఅత్ చేయవలసిన అవసరం ఏమున్నదను ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమగును.

దీని సమాధానమేమనగా – వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై హదీసును విని ఉన్నారు. అందువల్లే వారు ఖిలాఫత్ బైఅత్ చేయుట తప్పనిసరి, అనివార్యమని భావించిరి. నేడు కూడా కొందరు అవివేకులు మేము ముసల్మానులము. మాకు బైఅత్ చేయవలసిన అవసరం ఏమిటని అంటారు. అలాంటివారు రసూల్ (స.అ.స) పై హదీసును గమనించగలరని మనవి.

నేడు ఇస్లామియ అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థే ముసల్మానుల సర్వ ఆందోళనల, ఇబ్బందుల నివారిణి ఈ అల్లాహ్ త్రాడే ముసల్మానులను “బున్‌యాన్ మర్‌సూస్”గా చేయును. ఇది తప్ప ఏ సంస్థ, ఆధారము జామియా అరబియా ముసల్మానులను ఏకం చేయలేదు. ముసల్మానులను దజ్జాల్ పన్నాగముల, యాజూజ్ మాజూజ్ కుట్రల, ఉపాయముల నుండి ఈ ఢాలే రక్షిస్తుంది. ఎందుకనగా సయ్యద్‌నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సెలవిచ్చిరి– అనగా ! ఇమామ్ ఢాల్ వంటి వారు. వారి వెనుక ఉండి శత్రువును ఎదుర్కొనవచ్చును.

ముసల్మానులు ఢాలు లేకుండానే శత్రువుల దాడుల నుండి తమను తాము రక్షించుకొనుట సాధ్యము కాదు. ఏ సమాజమునైతే ముహమ్మద్ (స.అ.స) ఇలా ఆజ్ఞాపించారో “మీరు ప్రయాణములో ముగ్గురున్నచో ఒకరిని అమీర్‌గా ఎన్నుకొనుము.” ముసల్మానులు ఈ ఒక్క ఉప దేశాన్నే గ్రహించినచో ఖిలాఫత్ ప్రాముఖ్యత, విధేయత అర్థమగును. ముసల్మానులకు ముహమ్మద్ (సల.అస) ఈ ఉపదేశంలోనే ఖిలాఫత్ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని తెలిపిరి. నబీకరీం (స.అ.స)కు ఇంతగా అవిధేయులుగానున్న సమాజ సభ్యులు ఎలా అభివృద్ధి చెంది, విజయం సాధించగలరు.

అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ మజీద్‌లో విశ్వాసులకు ఇలా తెలిపినాడు.

“ఓ విశ్వాసులారా అల్లాహ్, అతని ప్రవక్త మిమ్ము సజీవులుగా చేయుటకు పిలిచినప్పుడు వారి మాట వినుము. నేడు అహ్మదియ్య జమాత్ తప్ప ఇతర వర్గాలు ఆధ్యాత్మిక జీవన ప్రాప్తికి, రక్షణకై ఎవరి పిలుపుపై లబ్బైక్ అంటారనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమగును. వారికి ఆధ్యాత్మిక జీవనాన్ని ప్రసాదించుటకు పిలుచువారెవరున్నారు? అటువంటి వారితో సంబంధం లేనందువల్లే ముసల్మానుల ఆధ్యాత్మిక జీవనంపై మరణం వ్యాపించి ఉంది. ఈ ఆధ్యాత్మిక మరణాన్ని సూచిస్తూనే హజ్రత్ (స.అ.స) ఇట్లు తెలిపిరి. “లా యబ్‌కా మినల్ ఇస్లామి ఇల్లా ఇస్‌ముహు” అనగా ! ఇస్లాం వీరి జీవితాలలో నామమాత్రంగానే ఉండును.

విశ్వాసులకు ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రసాదించుట తాత్కాలికమైన పని కాదు. నిరంతరం కొనసాగవలసిన విధి. ఏ విధంగానైతే భౌతిక జీవనం కొరకు ఆక్సిజన్ మరియు స్వచ్ఛమైన గాలి అవసరమో అదే విధంగా ఆత్మ జీవనానికై ఖలీఫా అయ్యదహుల్లాహు తాలా ఆధ్యాత్మిక శ్రద్ధ, దుఆ, ఉపదేశాలు మరియు శిక్షణ అవసరం.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బాలు ఇచ్చుట నేడు అహ్మదియ్య జమాత్ అదృష్టం. ఇవేకాక వివిధ దేశాలలో నిర్వహించు జల్సా, ఇజ్తిమాలలో విశ్వాస భరిత ఉపన్యాసాలు ఇస్తారు. బ్రిటన్ వార్షిక సభలో విశ్వ బైఅత్ సందర్భంలో క్రొత్తగా చేరువారితో పాటు పూర్వ అహ్మదీయులు కూడా మరల బైఅత్ చేస్తారు. హృదయపూర్వకంగా బైఅత్ చేయువారు ఒక నవ ఆధ్యాత్మిక జీవితాన్ని పొందినామను అనుభూతి అనుభవిస్తారు. సమస్త ముస్లిం వర్గాలు ఈ ఆధ్యాత్మిక అనుగ్రహం నుండి దూరమున్నాయి.

శ్రోతలారా ! ఖుర్‌ఆన్ మజీద్‌లోని కొన్ని సూక్తులకు ప్రథమంగా సయ్యద్‌నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖలీఫాలను ఉద్దేశించినవి. ఈ ఇరువురిలో ఏ ఒక్కరు లేకపోయిననూ ముసల్మానుల జీవితాలలో ఆధ్యాత్మిక, ధార్మికంగా పెద్ద లోటు ఏర్పడును. దీనిని మరెవ్వరు పూడ్చలేరు. ఈ సూక్తులు హజ్రత్ (స.అ.స) వరకే పరిమితమని భావించలేము. ప్రళయ దినము వరకు ఉండవలసిన గ్రంథంలో ప్రస్తావించుటయే ప్రస్తుతం కూడా అటువంటి వారు ఉండాలని నిరూపిస్తుంది. అల్లాహ్ తాలా దీనినే ఇట్లు తెలిపెను. (రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz